విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి

నవ తెలంగాణ -మిడ్జిల్

విద్యుత్ షాక్‌కు గురై యువ రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని వస్పుల గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వస్పుల గ్రామానికి చెందిన యువరైతు శ్రీశైలం (35). తన వ్యవసాయ పొలములో బోరు నడవడం లేదని విద్యుత్ నియంత్రిక పని చేయకపోవడంతో నియంత్రికా పీస్ వైర్లను సరి చేస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై అక్కడి కక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య కుమారుడు కూతురు ఉన్నారు. ప్రభుత్వ పరంగా యువ రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



నవతెలంగాణ

1

మహబూబ్‌నగర్

మంగళవారం | మే 14, 2024 | www.navatelangana.com

పోలింగ్ కేంద్రాలను పరిశీలన

నవ తెలంగాణ- బాలానగర్

పార్లమెంట్ ఎన్నిక సోమవారం గ్రామాలల్లో జరుగుతూ ఉండటంతో మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు,బాలానగర్ గౌతపూర్, బుడజాన్నపేట,పెద్దరేవెల్లి.పరిశీంచారు. సక్రమంగా పంచక పోవడంతో ప్రజలు పలు ఇబ్బందులకు గురవు తున్నారని కాంగ్రెస్ .టీఆర్ఎస్ నాయకులు కలెక్టర్ దృష్టికి తేగాఆయన వెళ్లిపోవడంతో ఇదేమిటని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బాలానగర్ మండల కేంద్రంలో 81వ కేంద్రంలో గంట సేపు కలెక్టర్ దృష్టికి తెచ్చినప్పటికీ పట్టించుకోక వెళ్లిపోవడంతో సమస్య పరిష్కరించ కుండా వెళ్లిపోయిన కలెక్టర్ మండల కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి. బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రవికుమార్. పలువురు దృష్టికి తెచ్చినప్పుడు పట్టించుకోలేదు.



మైలారంలో..
ఆరుగురు ఓటేశారు

- మైనింగ్ తవ్వకాలను నిరసిస్తూ గ్రామస్తుల ఎన్నికల బహిష్కరణ
- అధికారులు ఓటర్లను ప్రలోభ పరిచారు: గ్రామస్తులు



నవతెలంగాణ -బల్మూరు

మండల పరిధిలోని మైలారం గ్రామంలో సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికలలో 179 పోలింగ్ కేంద్రంలో ఆరుగురు ఓటర్లు మాత్రమే ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. గ్రామస్తులు ఏకగ్రీవంగా మైలారం గుట్టపై మైనింగ్ తోవకాలను నిరసిస్తూ గత కొన్ని రోజులుగా ఎన్నికలను బహిష్కరిస్తామంటూ పట్టుబట్టారు. అధికారులు నచ్చ చెప్పినప్పటికీ ఓటింగ్ రోజు కూడా ఎవరు ఓటింగ్ పాల్గొనకుండా ఎవరి ఇండ్లలో వారే ఉండిపోయారు. పోలింగ్ కేంద్రంలో 785 ఓటర్లకు గాను ఆరుగురు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పిఒ ఆంజనేయులు తెలిపారు. ఓటింగ్ ప్రారంభంలోనే ఆర్డిఓ మాధవి డిఎస్పి శ్రీనివాసులు తదితరులు అక్కడికి వచ్చి గ్రామస్తులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరినప్పటికీ గ్రామస్తులు ఎవరు ఓటింగ్ పాల్గొనలేదు. సాయంత్రం నాలుగున్నర ప్రాంతంలో ముగ్గురు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోగా ఐదు గంటల సమయంలో మరో ముగ్గురు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. ఇదిలా ఉండగా గ్రామస్తులు విలేకరులతో మాట్లాడుతూ ముగ్గురు మాత్రమే మా గ్రామానికి చెందిన ఓటర్లని మిగతా ముగ్గురు కొండనాగుల గ్రామానికి చెందిన వారిని వారిపై అధికారులు ప్రలోభాలకు గురిచేసి ఓటింగ్లో పాల్గొనేలా చేశారని ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా మైలారం గ్రామంలో మైనింగ్ తవ్వకాలను నిరసిస్తూ గ్రామస్తులు తమ నిరసనలు ఎన్నికల బహిష్కరణ పేరుతో నిరసన తెలియజేయడం పట్ల చర్చనీయాంశంగా మారింది.

ఓటు హక్కును వినియోగించుకున్న డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి దంపతులు



నవతెలంగాణ రాజాపూర్

దేశ అభివృద్ధి నిర్మాణంలో ఓటు కీలకపాత్ర పోషిస్తుందని ప్రజాస్వామ్య దేశాన్ని పరిరక్షించాలంటే తమకు కావలసిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలంటే తప్పకుండా ఓటు వేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం రాజపూర్ మండలం తిరుమలపూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.ముఖ్యంగా యువతీ యువకులు తమకు ఇష్టమైన నాయకుల్ని ఎన్నుకునే అవకాశం అవకాశం ఉందని అదేవిధంగా తమకు కోరుకున్న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని ఒక్క ఓటు కూడా చాలా కీలకమన్నారు.ప్రతి ఒక్కరు ఓటు వేసి ప్రజాస్వామ్య పరిరక్షణలో పాల్పంచుకోవాలని ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి సూచించారు.

ముగిసిన పోలింగ్

- మిడ్జిల్లో 80శాతం పోలింగ్



నవ తెలంగాణ- మిడ్జిల్

మిడ్జిల్ లో 80 శాతం పోలింగ్ అయినట్లు తహసీల్దార్ రాజు నాయక్ తెలిపారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామపంచాయతీ లలో ప్రశాంతంగా పోలింగ్ జరిగిందని తెలిపారు .మండలంలోని 33 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిర్వహించినట్లు అని తెలిపారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రాజాపూర్‌లో 84.61శాతం పోలింగ్

నవతెలంగాణ- రాజాపూర్..

రాజాపూర్ మండల కేంద్రంలోని ఉమ్మడి దొండ్లపల్లి గ్రామపంచాయతీలో ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో పోలైన ఓట్ల శాతం 84.61శాతం రాఘవపూర్, ఎన్నికల పోలింగ్ కేంద్రంలో పోలైన ఓట్ల శాతం 82% జొక్కంపేట్, ఎన్నికల పోలింగ్ కేంద్రంలో పోలైన ఓట్ల శాతం 87శాతం కుత్నేపల్లి, ఎన్నికల పోలింగ్ కేంద్రంలో పోలైన ఓట్ల శాతం 80శాతం దొండ్లపల్లి ఎన్నికల పోలింగ్ కేంద్రంలో పోలైన ఓట్ల శాతం 88% గా నమోదయ్యాయి. రాఘవపూర్, దొండ్లపల్లి, కుత్నేపల్లి గ్రామాలలో ప్రశాంతంగా జరిగిన పోలింగ్ కేంద్రాలు చోక్కంపేట గ్రామంలో పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత వాడి వేడిగా కొనసాగింది కాంగ్రెస్ ,బిఆర్ఎస్ ఇరు వర్గాల మధ్య ఘర్షణకు చోటు చేసుకున్నది. అక్కడ ఉన్న స్థానికులు ఈరువర్గాలను దూరం జరపడంతో ఉద్రిక్తత కుదుట పడింది.



కదలని కారు... వికసించని పువ్వు

- ఓట్లను బహిష్కరించిన మైలారం, ఏదిర గ్రామ ప్రజలు
- పలుచోట్ల ఈవీఎంల మొరాయింపు
- చేతి వైపు ఓటర్ల మొగ్గు
- బీజేపీ ఓటింగ్ పెరిగితే కాంగ్రెస్ కు నష్టం
- రెండో స్థానానికి బీఆర్ఎస్ మూడో స్థానానికి బీజేపీ
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు పెరిగిన మద్దతు

నవ తెలంగాణ -
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

బల్మూరు మండలం మైలారం గ్రామం మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇతర గ్రామంలో గ్రామస్తులు ఎన్నికలను బహిష్కరించారు. పలుచోట్ల ఈవీఎంల మొరాయింపు సాంకేతిక సమస్యలతో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. బీఆర్ఎస్ లోకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వచ్చిన తర్వాత ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా క్యాడర్లో ఉత్సాహం వచ్చింది. నిర్జీవంగా ఉన్న బీఆర్ఎస్‌కు జీవం పోసినట్లయింది. అయినా బీజేపీ అనూహ్యంగా తన ఓటు బ్యాంకు పెంచుకోవడంతో దాని ప్రభావం రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. మారుతున్న రాజ కీయ పరిణామాల రిత్యా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రెండో స్థానానికి పరిమితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికార పార్టీకి క్యాడర్ ఉన్నప్పటికీ సామాజిక వర్గాల బలాలు ప్రజా సంఘాల ప్రచారాలతో గెలుపోటములపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి కి ప్రజా ఆదరణ ఉన్నప్పటికీ త్రిముఖ పోటీలో ఎవరు విజయం సాధిస్తారో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి.మహబూబ్‌నగర్ పరిధిలో సైతం బీజేపీ దూకుడుతో ఉంది. ఎలక్షన్ మరో రెండు రోజులు ఉండగా బీజేపీ కి ఓటింగ్ శాతం పెరిగింది. మూడో స్థానంలో ఉన్న బీజేపీ కాంగ్రెస్ తో నువ్వా నేనా అన్నట్టుగా తన బలాన్ని పెంచుకుంది. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధి బృందం పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తే అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఉమ్మడి జిల్లాలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. బల్మూరు మండలం మైలారం గ్రామంలో ఎన్నికలను



ఏదిర గ్రామ ప్రజలు అందోళన

గ్రామస్తులు బహిష్కరించారు. ముఖ్యంగా గ్రామంలో 700 ఓట్లు ఉండగా కేవలం 5 మంది మాత్రమీ ఓటేశారు. అంటే 1.4 శాతం ఓటేశారన్నమాట. ఇక మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎద్దుల గ్రామంలో 3300 ఓట్లు ఉండగా కేవలం 30 మంది మాత్రమే ఓట్లు వేశారు. వీరంతా ప్రభుత్వ ఉద్యోగస్తులు కావడం విశేషం. కలెక్టర్లు మొదలుకొని మండలాధికారుల దాకా 100 శాతం ఓటింగ్ కోసం ఆరు నెలలుగా చేశారు. అయినా గ్రామాలకు గ్రామాలే ఓట్లను బహిష్కరిస్తుంటే అధికారులు ఏమి చేస్తున్నారో అర్థం కావడం లేదు. మైలారం గ్రామంలో మైనింగ్ తోవకాలను ఆపాలని ఏధిర గ్రామంలో అమర రాజా కంపెనీ నిర్మాణ పనులు ఆపాలని గ్రామస్తులు కోరుతున్నారు. పాలకులు పట్టించు కోకపోవడంతో గ్రామస్తులు ఇలాంటి తీవ్రమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. తెలకపల్లి మండలం నడిగడ్డ ఫరూక్నగర్ వంటి ప్రాంతాలలో రెండు గంటల పాటు ఈవీఎంలు మొరాయించాయి. అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంతో ఊపిరి పిలుచుకున్నారు.

ఉమ్మడి జిల్లాలో మారుతున్న సమీకరణలు

మహబూబ్నగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో 15 రోజుల క్రితం వరకు కాంగ్రెస్ మొదటి స్థానంలో ఉన్నది. అయితే ఇక్కడ బి ఆర్ ఎస్ రెండో స్థానం నుండి మూడో స్థానానికి పడిపోయింది. టిఆర్ఎస్ కు చెందిన ఓట్లు. బిజెపికి పడడంతో తీవ్ర పోటీని నెలకొంది. బిజెపి కాంగ్రెస్ నువ్వా నేనా అన్న రీతిలో పోలింగ్ సరళి కొనసాగింది. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్కు మంచి ఆదరణ కొనసాగింది. ఇక్కడ టిఆర్ఎస్ మధ్యలోనే చేతులెత్తేసి బిజెపికి అనుకూలంగా మారింది. దీంతో మూడో స్థానంలో ఉన్న బిజెపి రెండో స్థానానికి ఎగబాకింది. నాగర్ కర్నూల్ లో కాంగ్రెస్ మొదటి స్థానంలో ఉండగా మహబూబ్నగర్లో బిజెపి కాంగ్రెస్ ల మధ్య పోటీ తో ఓటింగ్ సరళి చూస్తే తక్కువ ఓట్లతోనైనా కాంగ్రెస్ గెలుస్తుందని ఆశలు ఉన్నాయి.

గద్వాల జిల్లాలో 74.02శాతం పోలింగ్

- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి బి.ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ సోమవారం సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి జోగులాంబ గద్వాల జిల్లాలో 74.02 శాతం పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. గద్వాల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 74.93%, అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 73.11% పోలింగ్ జిల్లా మొత్తం 74. 02 శాతం పోలింగ్ జరిగినట్లు చెప్పారు. సాయంత్రం 6:00 గంటలలోపు పోలింగ్ కేంద్రం క్యూ లైన్ లో ఉన్నవారందరు ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశం కల్పించినట్టు తెలిపారు. పోలింగ్ కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల అధికారులు, సిబ్బంది ఉదయం నుంచి తమ విధులను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.





ఓటింగ్ కు పోటెత్తిన ఓటర్లు.. ప్రశాంతంగా పోలింగ్

- పోలింగ్ కేంద్రాల వద్ద భారులు తీరిన ఓటర్లు
- పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు
- గాదిర్యాల్ లొ 110 బూతుల్లో 30 నిమిషాలు మొరాయించిన ఈవీఎం

నవతెలంగాణ మహమ్మదాబాద్

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మండలంలోని సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముసింది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల దగ్గర ఓటర్లు బార్లు తీరారు. యువత ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపించారు. వృద్ధులు వికలాంగులకు వీల్ చైర్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లి ఓట్లు వేయించారు... మండల పరిధిలోని గాదిర్యాల్ 110 బూతులు పోలింగ్ ప్రారంభంలోనే ఒక ఈవీఎం సుమారు 30 నిమిషాలు మొరాయించింది.. ఓటర్లు కొంత ఇబ్బందికి గురవుగయ్యారు...డిఎస్పీ సుదర్శన్, స్థానిక ఎస్ఐ శేఖర్ రెడ్డిలు మండలంలో పాలు పోలింగ్ కేంద్రాల్లో శాంతిభద్రతలను పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు ఏర్పాటు చేయడంతో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది.





ఓటు హక్కును వినియోగించుకున్న అభిమన్యు రెడ్డి

నవతెలంగాణ రాజాపూర్

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలో చొక్కంపేట గ్రామంలో సతిసమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్న బిఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి తమరి సతీమణి నిశితరెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



బాలానగర్‌లో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ- బాలానగర్

పార్లమెంట్ ఎన్నికలలో సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్న టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శ్రీ లక్ష్మారెడ్డి వినియోగించుకున్నారుజ

పోలింగ్ ప్రశాంతం



హన్వాడలో..

నవతెలంగాణ -హన్వాడ

మండలంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది ఉదయము పోలింగ్ బూతులకు ఓటర్లు భారీగా తరలి వెళ్లారు మధ్యాహ్నం కొంతమేరకు మందకోడిగా కొనసాగింది కాంగ్రెస్ బిజెపి పార్టీల మధ్య నువ్వా నేనా అన్నట్లు పోలింగ్ జరిగింది టిఆర్ఎస్ పార్టీ అక్కడక్కడ కొంత ఓటర్లను ప్రభావితం చేసింది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లో పాయి కారిగా బీజేపీ పార్టీ కి మద్దతు తెలిపినట్లు సమాచారం మండలంలో బిజెపి పార్టీ ముందంజలో ఉన్నట్లు సమాచారం

మహబూబ్ నగర్ జిల్లా లోని మాచనపల్లి గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుడు పసుల రాజు,బీఎస్పీపార్టీ జిల్లా అధ్యక్షుడు బోయ శీను, సీపీఐ(ఎం)నాయకులు హనుమంతు, రఘు, శ్రీకాంత్, యాదయ్య, రఘు, అంజి, రవి నాయక్ ఓటు హక్కును సంపూర్ణంగా వినియోగించుకున్నారు.





తన ఓటు హక్కును వినియోగించుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే.

నవతెలంగాణ- బాలానగర్

పార్లమెంట్ ఎన్నికలను సోమవారం జరుగుతుండటంతో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి రాజాపూర్ మండలం రంగారెడ్డి గూడెం గ్రామంలో తన ఓటు హక్కును కుటుంబ సభ్యులతో వినియోగించుకున్నారు.



ఓటు హక్కు వజ్రాయుధం



నవతెలంగాణ - వనపర్తి

పార్లమెంట్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట 165 వ పోలింగ్ కేంద్రంలో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ ఓటు హక్కు ను విని యోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు వజ్రాయుధం అని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి వచ్చే వారు నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణంలోఎన్నికలు జరుగడానికి సహకారించాలని ఆమె కోరారు.

ఈవీఎంల ఏర్పాటులో తారుమారు



ఆత్మకూరు: పట్టణంలో జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ నెంబర్ 207 నందు, నియోజకవర్గంలో అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో రెండు ఈవీఎం లను ఏర్పాటు చేశారు. ఒక ఈవీఎంలో 16 గురు అభ్యర్థులు వారి గుర్తులు, మరో ఈవీఎంలు 16 గురు అభ్యర్థులు వారి గుర్తులను ఏర్పాటు చేశారు. ఈ విధంగా రెండు ఈ ఈవీఎం లను ప్రతి కేంద్రంలో ఏర్పాటు చేశారు. బూత్ నంబర్ 207లో ఓటర్లకు నమోదు కోసం ఏర్పాటు చేసే క్రమంలో కుడియడమలుగా ఈవీఎంలు మొదటగా 16 సంఖ్య నుండి ప్రారంభమయ్యే ఈవీఎంలు పెట్టారు. దాని పక్కన ఒకటి నుండి ప్రారంభమయ్యే ఈవీఎంని పెట్టడంతో దీనితో కొందరు ఓటర్లు తికమకపడ్డారునట్లు తెలిపారు.అయితే ఇట్టి విషయం మధ్యాహ్నం కొందరు ఓటర్లు గుర్తించి మధ్యాహ్నం అధికారుల దృష్టికి తేవడంతో కొద్దిసేపు గందరగోళం ఏర్పడి, పోలింగ్ నిలిచిపోయింది, దీనితో తప్పిదాన్ని గుర్తించిన అధికారులు తిరిగి సరైన క్రమంలో ఈవీఎంల నుంచి ఉంచడంతో తిరిగి పోలింగ్ కొనసాగించారు.

పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతం

- జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవర్
- ఉత్సాహం చూపిన యువ ఓటర్లు
- అమరచింతలో 228 పోలింగ్ స్టేషన్లో మొరాయించిన ఈవీఎం.
- పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ మల్లు రవి
- పోలింగ్ కేంద్రాన్ని పరిశీలింస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ - వనపర్తి

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలు వనపర్తి జిల్లాలో శాంతియుతంగా పారదర్శకంగా నిర్వహించడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ ధన్యవాదాలు తెలిపారు. వనపర్తి జిల్లాలో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు సాయంత్రం 6 గంటలకు సమాప్తం అయినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు సైతం పారదర్శకంగా తమ ఓటును వినియోగించు కున్నందుకు అభినందనలు తెలిపారు. వనపర్తి జిల్లాలో సాయంత్రం 6.00 గంటల వరకు దాదాపు 66.56 శాతం ఓట్లు పోల్ అయ్యాయని పూర్తి ఓటరు టర్నౌట్ రేపటి వరకు ప్రకటించడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లా ఓటర్లు ప్రజాస్వామ్యం పట్ల గౌరవం ఉంచుతూ స్ఫూర్తిదాయకంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని అభినందించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో తమవంతు బాధ్యతలు నిర్వర్తించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.వనపర్తి జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో నిర్ణీత సమయానికి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ. ఐ.డి.ఓ.సి. లోని సమీకృత కంట్రోల్ రూమ్ నుండి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ పర్యవేక్షించారు. అవసరమైన చోట ఎన్నికల సిబ్బందికి తగు సూచనలు చేస్తూ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేశారు.

వీపనగండ్ల : మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తాసిల్దార్ వరలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు మండలంలో 29 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని 23 938 ఓటర్లకు గాను 15664 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని 65శాతం నమోదు కావడం జరిగిందని పేర్కొన్నారు.అన్ని పోలింగ్ కేంద్రాల్లో వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఆత్మకూర్: పట్టణ మండల పరిధిలోని పోలింగ్ బూతు లల్లో సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికల పోలింగ్ లో యువత ఉత్సాహంతో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. మొదటిసారి ఉపయోగించు కోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటు చేసిన వివిధ పోలింగ్ బూతుల యందు మున్సిపల్ సిబ్బంది ఓటర్లకు సహాయ కులుగా ఉండి పోలింగ్ సక్రమంగా నిర్వహించేందుకు సహకరించారు.పోలింగ్బూత్ల దగ్గర వృద్ధులకు వీల్ చైర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులు ఏర్పాటు చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు.





పెబ్బేరు: ప్రతి ఒక్కరూ పార్లమెంటు ఎన్నికల్లో ఓటును స్వేచ్ఛగా వేశారని నాగర్కర్నూల్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం పెబ్బేరు



మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని, గుమ్మడం గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలో కొన్నిచోట్ల కాంగ్రెస్ పార్టీ ఇబ్బందులు కలిగించిందని అన్నారు. పెబ్బేరు పోలింగ్ కేంద్రాన్ని నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి సందర్శించారు. పోలింగ్ జరుగుతున్న విధానాన్ని నాయకులతో అడిగి తెలుసుకున్నారు. మండలం మొత్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎండలు ఉన్నందున పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు టెంట్లు నీటి సౌకర్యం కల్పించారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా చేశారు. ఓటు వేయడానికి వచ్చే వారితో ఐడెంటి కార్డులను చూసి లోపలికి పంపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు టిఆర్ఎస్ నాయకులు పెద్దింటి వెంకటేష్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ తో కలిసి పాల్గొన్నారు. మల్లు రవి వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: పార్లమెంటు ఎన్నికల్లో సోమవారం అమరచింత మండలంలో ఓటర్లు ప్రశాంతంగా ఓటింగ్ లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆరోజు ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల దాకా ఓటర్లు



ఆయా పోలింగ్ స్టేషన్లలో ఓటర్లు అధిక శాతం లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు.అమరచింత మండల పరిధిలో 26 పోలింగ్ స్టేషన్లలో ఓటర్లు తమ తమ ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.అమరచింత మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్ 228లో మధ్యాహ్నం ఒంటిగంట,, నుంచి మూడు గంటల దాకా ఈవీఎంలు మురాయించడంతో ఓటర్లకు ఇబ్బంది కలిగింది. పోలింగ్ స్టేషన్ ప్రిసైడింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు తక్షణమే టెక్నికల్ ఆఫీసర్ తో చూయించగా ఈవీఎం బ్యాటరీ లోపం వల్ల ఆగిపోయిందని తెలిపారు. తక్షణమే ఆత్మకూరు నుంచి కొత్త ఈవిఎంని చెప్పించి మళ్ళీ మధ్యాహ్నం మూడు గంటల నుంచి పోలింగ్ బూతులో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.228 పోలింగ్ స్టేషన్లో ఈవీఎం మురాయించడంతో అక్కడికి అడిషనల్ ఎస్పీ రాందాస్ సందర్శించి పరిశీలించారు.

మదనాపురం: మండలంలో సోమవారం మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ అబ్రహాం లింకన్ పర్యవేక్షణ చేసి అక్కడి అధికారులకు పలు సలహాలు ఇచ్చారు. మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచి వైద్య సిబ్బంది చేత ఓటర్లకు సేవలు అందించారు.దేవరకద్ర నియోజకవర్గంలో 75.25 శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు.



పోలింగ్ సరళిని తెలుసుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ - ఆత్మకూరు

పట్టణంలోని సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికల సర్వే ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నాయకులను నాయకులను అడిగి తెలుసుకున్నారు .ఇట్టి కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్ ,మాజీ అధ్యక్షులు రహమతుల్లా ,నియోజకవర్గ యువజన నాయకులు తులసి రాజు, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, నియోజకవర్గ ఇన్చార్జ్ షాబుద్దీన్ ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎస్పీ తనిఖీ



నవతెలంగాణ - వనపర్తి

నాగర్కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని సమస్యా త్మక పోలింగ్ కేంద్రాల్లో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి సోమవారం పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. వనపర్తి జిల్లా కొత్తకోటలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్,మదనాపురం మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎప్ స్కూల్, పెద్దమందడి మండలంలోని మోజర్ల గ్రామంలోని స్కూలు, గణపురం మండలంలోని సోలిపూర్ గ్రామం లో హైస్కూల్, వనపర్తి పట్టణము బాలికల హై స్కూల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. అలాగే ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజా స్వామ్యంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

రాధాకృష్ణకు ఘన నివాళి



నవతెలంగాణ - వనపర్తి

మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బండారు రాధాకృష్ణ మృతిపట్ల మాజీ పార్లమెంట్ సభ్యులు,వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల. చంద్రశేఖర్ రెడ్డి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఒక మంచి ప్రజాసేవకున్ని ప్రజలు కోల్పోయారని,విలువలు కలిగిన రాజకీయ నాయకుడు రాధకృష్ణ అని అన్నారు. ఆయన మృతదేహంపై పూలమాలలు ఉంచి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.రావుల చంద్రశేఖరరెడ్డి వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, మాజీ కౌన్సిలర్ నందిమల్ల.శారద, ముద్దసర్, యాదయ్య బాలయ్య నాయుడు ఉన్నారు.

అంబులెన్స్లో ప్రసవం



ఆత్మకూరు : మండల పరిధిలోని మొట్లంపల్లి గ్రామానికి చెందిన జ్యోతి పురిటీ నొప్పులతో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు చేరిక కావడం జరిగింది. అయితే వైద్యులు జిల్లా ఆసుపత్రికి వెళ్లాలని సూచించడంతో అంబులెన్సులో జిల్లా ఆసుపత్రికి వెళుతున్న క్రమంలో మార్గమధ్యలో అంబులెన్స్ లోనే జ్యోతి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అని అంబులెన్స్ సిబ్బంది ఎల్ఎంటి యశోద, పైలెట్ ఫరీద్ తెలిపారు. అనంతరం తల్లి బిడ్డలను జిల్లా ఆసుపత్రిలో చేర్పించినట్లు వారు పేర్కొన్నారు.

అమరచింతలో 74.82 శాతం పోలింగ్



నవతెలంగాణ - అమరచింత

మహబూబ్నగర్ పార్లమెంటు ఎన్నికలలో అమరచింత మండలంలో 74.82 శాతం ఓటింగ్ జరిగిందని తహసిల్దార్ షేక్ చాంద్ పాషా తెలిపారు. సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రశాంతంగా ఎన్నికల్లో జరిగావని తెలిపారు. మండలంలో మొత్తం 22,946 ఓట్లు ఉండగా అందులో 17, 170 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. పురుషులు 8585, స్త్రీలు 8585 మంది ఓటర్లు ఓటింగ్లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 14 ఎంపీ సీట్లు గెలవబోతున్నాం

- మంగంపల్లి గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



నవతెలంగాణ -పెద్దమందడి

ప్రస్తుతం జరుగుతున్న ఎంపీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14 ఎంపీ సీట్లను గెలవబోతున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారు.సోమవారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలోని 66వ పోలింగ్ బూత్ లో ఎంఎల్ఏ మేఘారెడ్డి, సతీమణి శారద రెడ్డి దంపతు లిద్దరూ వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేలాది కుటుంబాలను కలిశామని ఎక్కడ చూసినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వనపర్తి నియోజకవర్గంలో 60 వేల నుంచి 70 వేల ఓట్ల మెజారిటీతో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గౌరవ శ్రీ డాక్టర్ మల్లు రవి గారు గెలవబోతున్నారని ఆయన పేర్కొన్నారు.రానున్న కాలంలో బీఆర్ఎస్ కనుమరుగవడం ఖాయమని ఆయన అన్నారు. హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీని దీవిస్తున్న ఓటర్ల అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

నవతెలంగాణ - వనపర్తి

పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా వనపర్తి జిల్లాలో సోమవారం నిర్వహించిన పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రం మర్రికుంటలోని 165/78 పోలింగ్ కేంద్రం లో జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసి అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు ద్వారానే బలమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించుకోగలమని ప్రజల విశ్వసించాలని ఆయన సూచించారు. అలాగే వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలోని 66వ పోలింగ్ బూత్ లో ఎంఎల్ఏ తూడి మేఘారెడ్డి దంపతులిద్దరూ వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ 119 జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన లోక్ సభ పోలింగ్ ఎన్నికలు

- సజావుగా నిర్వహించడంలో తమ వంతు బాధ్యతలు నిర్వర్తించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- పటిష్ట భద్రత నడుమ EVMలు స్ట్రాంగ్ రూమ్ కు తరలింపు
- జిల్లాలో పలు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించిన ఎస్పి శ్రీమతి రక్షిత కే మూర్తి



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లాలో లోక్ సభ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా కేంద్రంతో పాటు, ఘణపురం, పెద్దమందడి, కొత్తకోట, మదనాపురం వివిధ పోలింగ్ కేంద్రాలను ఎస్పి గారు సందర్శించి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి, పోలింగ్ సరళిని పరిశీలించారు.సమస్యాత్మక ప్రాంత పోలింగ్ కేంద్రాల్లో భద్రత బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలిసు అధికారులు, సిబ్బంది, ITBP, కేరళ పోలీసులు, కర్ణాటక పోలీసులు, TSSP, మరియు శిక్షణ కానిస్టేబుల్ ఇతర శాఖల సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించారని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలు వనపర్తి జిల్లాలో శాంతియుతంగా పారదర్శకంగా నిర్వహించడంలో కృషిచేసిన వనపర్తి జిల్లా ప్రజలందరికీ ధన్యవాదాలు అని ఎస్పీ గారు తెలిపారు. వనపర్తి జిల్లా ఓటర్లు ప్రజాస్వామ్యం పట్ల గౌరవం ఉంచుతూ స్ఫూర్తిదాయకంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని ఎస్పీ గారు అభినందించారు.

72.73 శాతం పోలింగ్ నమోదు

నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణ మండల పరిధిలో సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మండలం 72.73 శాతం ఓటింగ్ నమోదయింది. పట్టణంలోని వివిధ పోలింగ్ కేంద్రాలు బాలికల ఉన్నత పాఠశాల, పాత మున్సిపల్ ఆఫీస్, హరిజనవాడ స్కూల్, జూనియర్ కళాశాల, ఉర్దూ మీడియం స్కూల్ నందు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కేంద్రాలలో మున్సిపల్ వారు సిబ్బందితో తగు ఏర్పాటు చేయడం జరిగింది .మొత్తం మండలంలో 35 కేంద్రాలలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. మండలంలో అతి తక్కువ ఆత్మకూరు పట్టణంలోని పీఎస్ 214 నందు కేవలం 60.30 శాతం నమోదు కాగా, అత్యధికంగా గుంటీపల్లి గ్రామం పిఎస్ నెంబర్ 191 నందు 88.13శాతం నమోదైనది . ఐటి



పోలింగ్ ను స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ఎస్సై నరేందర్ బందోబస్తు ఏర్పాటు చేశారు .పోలింగ్ కేంద్రాలను జిల్లా అడిషనల్ ఎస్పీ రాందాస్ తేజవత్ పరిశీలించారు. సెక్టోరియల్ అధికారిగా పంచాయతీరాజ్ ఏఈ ధర్మరాజు నిర్వహించారు.



3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | మే 14, 2024 | www.navatelangana.com

పోలింగ్ బూత్‌ల సందర్శన

- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



నవతెలంగాణ కందనూలు

ఈరోజు పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ 9 ఏరి యాలలో ఉన్న పోలింగ్ లొకేషన్స్ అనగా (నాగర్ కర్నూల్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ , నాగర్ కర్నూల్ జూనియర్ కాలేజ్ , తెలకపల్లి ,నాగనుల్ , గుడిపల్లి , తాడూర్ ,బిజినేపల్లి ,పాలెం ,దేశీ ఇటిక్యాల , ఉయ్యాలవాడ మొత్తం 9 లొకేషన్స్ మరియు 16 పోలింగ్ స్టేషన్లను విజిట్ చేసి చెక్ చేయడం జరిగింది.

త్రిముఖ పోటీలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు ఖాయం

- పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గల్లంతైయింది
- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాజీపేట

త్రిముఖ పోటీలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భారీ మెజార్టీతో గెలవబోతున్నాడని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. మండలంలోని నేరాలపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఓటు వేసి విలేకరులతో మాట్లాడారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గం లో ఒకటి రెండు చోట్ల కాంగ్రెస్ పార్టీ వాళ్లు గొడవలు చేస్తున్నారు. వాళ్లకు అర్థమైపోయింది కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలతోని ప్రజలలోనికి వెళ్లి ఓట్లు అరిగే పరిస్థితి లేదు 5వందలు ఇచ్చినా 4వేలు పెన్షన్ ఏది అని అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చింది అన్నారు. అందుకోసమే ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయలేకపోయారని విమర్శించారు. నియోజకవర్గంలో త్రిముఖ పోటీ జరుగుతుంది. ఈ త్రిముఖ పోటీలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలవబోతున్నాడని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాలు ఓట్లు అడగడానికి వెళితే క్షణికావేశం తోటి మాయమాటలు చెప్పి మోసపూరితమైన మాటలు చెప్పి కాంగ్రెస్ వాళ్లు ఓట్లు వేయించుకున్నారని ప్రజలు తెలిపారు. కెసిఆర్ ఇచ్చిన రైతుబంధు ఐదు వేలు పెన్షన్ రెండు వేల అవే వస్తున్నాయి. ఇంతవరకు సిలిండర్ పైసలు లేవు మహిళా భృతి లేదు బంగారం లేదు అందుకోసమే ఈసారి తప్పకుండా కారు గుర్తుకు ఓటేస్తామని తెలిపారు. ప్రజలు చేతి గుర్తుకు వేశాను కానీ ఇప్పుడు నిజం తెలుసుకుని కారు గుర్తుకే వేస్తానని ప్రజలు స్వచ్ఛందంగా అంటున్నారు ఏ ప్రభుత్వానికైనా నాలుగు సంవత్సరాలకు వ్యతిరేకత వస్తుంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బాక్సాఫీస్ దగ్గర బద్దలైందని రేవంత్ రెడ్డి సినిమా బయటికి రాలేదని విమర్శించారు. ఏది ఏమైనా ఈ త్రిముక పోటీలో కేసీఆర్ కు ఉన్నటువంటి అభిమానంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చి రైతులు రైతు కూలీలు వృద్ధులు కారు గుర్తుకు ఓటు వేసి బ్రహ్మాండంగా మెజార్టీతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలిపించబోతున్నారని అని ధీమా వ్యక్తం చేశారు.

ఓటు హక్కును వినియోగించుకున్న రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ ఉదయ్ కుమార్, మహేశ్వరి దంపతులు,



నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, సతీమణి మహేశ్వరితో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, మానిటరింగ్ చేస్తున్నారు. సోమవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర పాఠశాల లోని 115 పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు వేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ... పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నిర్ణీత సమయానికి అన్ని పోలింగ్ బూత్ లలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఉదయం 7.00 గంటలకు ముందే అనేక మంది ఓటర్లు పోలింగ్ బూత్ ల వద్దకు తరలివచ్చి, క్యూ లైన్ లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఉదయం 11గంటల వరకు 27.74.శాతం ఓటింగ్ సరళి నమోదయింది అన్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని ఏక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ హాల్ నుండి వెబ్ కాస్టింగ్ కెమెరాల కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ సరళని పరిశీలిస్తున్నారు. పోలింగ్ సజావుగా సాగేందుకు అవసరమైన సలహాలు సూచనలు అందిస్తున్నారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలిపేందుకు సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టారు. ఉదయం నుంచి వాతావరణం చల్లగా ఉండటంతో అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్యూలైన్లలో నిలిచి ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ఈరోజు సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని 6 గంటల వరకు పోలింగ్ కేంద్రం లోపలి ఉన్నవారికి టోకెన్లు అందించడం జరుగుతుందని వారు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు అని వివరించారు.

ప్రశాంతంగా ముగిసిన లోక్‌సభ ఎలక్షన్

నవతెలంగాణ కొల్లాపూర్

కొల్లాపూర్ పట్టణంలో మున్సిపల్ కౌన్సిలర్లు మహిళా ప్రజాప్రతినిధులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు కొల్లాపూర్ పట్టణంలో ప్రజా ప్రతినిధులు భారత రాజ్యాంగం కల్పించిన తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.. మంత్రి జూపల్లి కృష్ణారావు బి ఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బూతులను పర్యవేక్షించారు. ప్రపంచంలోనే ఎంతో మహోన్నతమైన భారత రాజ్యాంగం మనకు కల్పించినటువంటి ఓటు హక్కును వినియోగించుకున్నటువంటి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దంపతులు ,మంత్రి కుమారుడు జూపల్లి సైన్యం, కొల్లాపూర్ మున్సిపల్ కౌన్సిలర్స్ . మాజీ వార్డు సభ్యురాలు ప్రజా ప్రతినిధులు ఓటు హక్కు పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరిని ఓటు వేసే విధంగాప్రయత్నంలో సఫలం చెందడం జరిగింది. ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం .



వెల్దండలో..



ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు..

- మొరాయించిన ఊరుకొండ, రాంరెడ్డిపల్లి ఈవీఎంలు.
- నిబంధనలు ఉల్లంఘించారని సిఐ ఆగ్రహం.
- నాగర్‌కర్నూల్ జిల్లా మండలాల్లో ఎన్నికలు



అచ్చంపేటలో..

నవతెలంగాణ - ఊరుకొండ

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఊరుకొండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని 22 బూతుల్లో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఊరుకొండ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉదయం ఏడు గంటలకు ఎన్నికల పోలింగ్ ప్రారంభం కాగా.. ఊరుకొండ, రామిరెడ్డిపల్లి గ్రామాల్లోని పోలింగ్ బూతుల్లో ఈవీఎం మిషిన్లు గంటపాటు మొరాయించాయి. ఊరుకొండ, ముచ్చర్లపల్లి, ఊరుకొండ పేట గ్రామాలలో కొంతమంది నిబంధనలు ఉల్లంఘించారని సిఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఊరుకొండ మండలంలో మొత్తం 17,643 ఓట్లకుగాను.. 14,345 ఓట్లు పోలు కావడం తో 81.31% ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మండలంలోని గుడిగానిపల్లి పోలింగ్ బూతుల్లో 1231 ఓట్లకు గాను 978 ఓట్లు పోలయ్యాయి. మాదారం పోలింగ్ బూతుల్లో 2,626ఓట్లకు గాను 2069 ఓట్లు పోలయ్యాయి. జగబోయినపల్లి పోలింగ్ బూతులో 1189 ఓట్లకు గాను 962 ఓట్లు పోలయ్యాయి. రాంరెడ్డి పల్లి పోలింగ్ బూతుల్లో 1286 ఓట్లకు గాను 1110 ఓట్లు నమోదు అయ్యాయి. బొమ్మరాశీ పల్లి పోలింగ్ బూతులో 1096 ఓట్లకు గాను 858 ఓట్లు పోలయ్యాయి.

ఊరుకొండ మండల కేంద్రంలోనీ పోలింగ్ బూతులో 1168 ఓట్లకు గాను 946 ఓట్లు పోలయ్యాయి. ముచ్చర్లపల్లి గ్రామంలోని పోలింగ్ బూతులో 1175 ఓట్లకు గాను 973 ఓట్లు పోలయ్యాయి. రేవల్లి పోలింగ్ బూతుల్లో 1669 ఓట్లకు గాను 1350 ఓట్లు పోలయ్యాయి. రాచాలపల్లి పోలింగ్ బూతుల్లో 1687 ఓట్లకు గాను 1352 ఓట్లు పోలయ్యాయి. ఊరుకొండ పేట పోలింగ్ బూతుల్లో 1561 ఓట్లకు గాను 1335 ఓట్లు పోలయ్యాయి. నర్సంపల్లి గ్రామ పోలింగ్ బూతులో 793 ఓట్లకుగాను 617 ఓట్లు పోలయ్యాయి. జకినాలపల్లి గ్రామ పోలింగ్ బూతుల్లో 1217 ఓట్లకు గాను 1008 ఓట్లు పోలయ్యాయి. ఇప్ప పహాడ్ పోలింగ్ బూతులో 945 ఓట్లకు గాను 787 ఓట్లు పోలయ్యాయి. స్థానిక ఎస్సై వీరబాబు ఆధ్వర్యంలో చేపట్టిన గట్టి పోలీస్ బందోబస్తుతో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, మండల అధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : లోక్ సభ ఎన్నికలు నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలో ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఓటు వేసేందుకు అధికారులు అనుమతిచ్చారు. లింగారం మండలం అవుసలి కుంట గ్రామంలో ఆదర్శ మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు అర్హతకరమైన వాతావరణం కల్పించారు. ఉప్పునుంతల మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదర్శ మహిళ పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో 339 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అమ్రాబాద్ మండలం ఎల్మ పల్లిలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టణంలోని ఏయుపిఎస్ పాఠశాలలో నాగర్ కర్నూల్ ఎంపీ పోతగంటి రాములు కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇదే పోలింగ్ బూత్ లో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. 62.70% శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

పెంట్లవెల్లి : పెంట్లవెల్లి మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు అధిక మొత్తంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రశాంతంగా పార్లమెంటు ఎన్నికల్లో కొనసాగాయి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పెంట్లవెల్లి మండలానికి బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు ప్రశాంతంగా శాంతియుతంగా పోలింగ్ కేంద్రాలు కొనసాగాలని ఎటువంటి అల్లర్లు ఉండకూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెంట్లవెల్లి మండల ఎంపీపీ ఉమామహేశ్వరి రాజేష్ జెడ్పిటిసి చిట్టెమ్మ సురేందర్ గౌడ్ గోవు రాజు, బ్రహ్మయ్య తదితరులు నాయకులు పాల్గొన్నారు.

కందనూలు : నాగర్ కర్నూల్ పట్టణం మరియు నియోజకవర్గం లోని తాడూర్, తెల్కపల్లి మండలలోని పోలింగ్ కేంద్రాలు 183,184,185,187,188 బూత్ లలో తిరుగుతూ పోలింగ్ సరళి పరిశీలించారు. పరిశీలిస్తూ స్థానిక పోలింగ్ ఏర్పాట్లను మరియు నమోదు అయినా పోలింగ్ శాతం ని బూత్ లెవెల్ ఆఫీసర్స్, స్థానిక పోలీస్ సిబ్బంది ని అడిగి తెల్సుకున్నారు. మన నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి " డా. మల్లు రవి , ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోదర్ రెడ్డి ఉన్నారు. సీనియర్ సిటిజన్స్ ఓటు హక్కును వినియోగించుకున్న రిటైర్డ్ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రిటైర్డ్ ఉద్యోగులు అందరూ కోరారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ సంజయ్ నగర్ కాలనీ బూత్ నంబర్ 118 లో కుటుంబసభ్యుల తో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి ,డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈరోజు తిమ్మాజీపేట్ మండలంలోని తన స్వగ్రామం నేరెళ్లపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఉప్పునుంతల : పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఉప్పునుంతల మండలం ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం పలు గ్రామాలలో పర్యటించి గ్రామాల్లో ప్రజలందరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

కల్వకుర్తి : కల్వకుర్తి నియోజకవర్గం లో 72.51 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. నియోజకవర్గంలోని వెల్దండ, కల్వకుర్తి, మాడుగుల, తలకొండపల్లి, కడ్తాల్, ఆమనగల్లు మండలాల లో ఓటర్లు ఎంతో ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. పార్లమెంటు ఎన్నికలలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా 72 శాతం పైగా పోలింగ్ నమోదు కావడం చూస్తుంటే ఓటరు ఎంత ఉత్సాహంగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు తెలుస్తుంది. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ మంత్రి చిత్రంజందాస్, ఎంపీ రాములు, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బిజెపి అభ్యర్థి భరత ప్రసాద్, తదితర ముఖ్య నాయకులు కల్వకుర్తి నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.



తిమ్మాజీపేటలో..

ఏ దేశమేగినా...ఎందుకాలిడినా.. పొగడరా నీ తల్లి భూమి భారతిని.. అన్న సామెతను గుర్తుచేసుకుంటున్నారు. పలువురు ప్రవాస భారతీయులు.. జన్మభూమిపై మమకారంతో ప్రజాస్వామ్య పరిరక్షణలో తామెప్పుడూ భాగస్వాములమై ఉంటామని మరోమారు నిరూపించుకుంటున్నారు. ఉద్యోగ రీత్యా ఏ దేశంలో ఉన్నా నిత్యం స్వదేశంలోని విశేషాలు, పరిణామాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. స్థానికంగా ఉన్నా ఒక్క ఓటే కదా వేయకుంటే ఏమవుతుందిలే అని నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి కళ్లు తెరిపించేలా, ప్రతిష్ఠాత్మకంగా సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికల కోసం ఖండాంతరాలు దాటి వచ్చారు ప్రవాస భారతీయులు.



కందనూలులో..

కందనూలు : నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గాల్లో . ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ సజావుగా ముగిసింది ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహన.ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఈవిఎం లను నాగర్ కర్నూల్ పట్టణంలోని నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డు లో ఏర్పాటుచేసిన రిసెప్షన్ సెంటర్ కు తరలించి అక్కడ ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములో భద్రపరచనున్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశమందిరంలో లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ సక్రమంగా, సజావుగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన ఓటర్లకు, ప్రజలకు భాగస్వాములైన అధికార యంత్రాంగాన్ని ఆయన అభినందించారు. ఎన్నికల సమాచారం ఎప్పటి కపుడు ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులను ఆయన అభినందించారు.

వంగూరు : వంగూరు మండలంలోని 27 గ్రామపంచాయతీలకు 33,167 మొత్తం ఓట్ల గాను 72.86 శాతం పోలింగ్ ఓటు నమోదు అయినట్లు రిటర్నింగ్ అధికారి కిరణ్మయి తెలిపారు. 27 గ్రామపంచాయతీలలో ఓటర్లు వినియోగించుకోవడంతోపాటు సీఎం సోదరులు జగాల్ రెడ్డి కృష్ణారెడ్డి జడ్పిటిసి కేవీయన్ రెడ్డి సొంత గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం వంగూరు మండలంలో 56 బూతులు ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు అవాంఛనీయ చర్యలు జరగకుండా పోలీస్ సిబ్బంది అధికార యంత్రాంగం చొరవతో గత ఎన్నికల కంటే కూడా ఈసారి 15 బూతులు ఎక్కువ కూడా పెట్టడం జరిగిందని రిటర్నింగ్ అధికారి కిరణ్మయి అన్నారు. ఈ ఎన్నికలకు పోలీస్ సిబ్బందితోపాటు అంగన్వాడి ఆరోగ్యశాఖ డాక్టర్లు ఆశ వర్కర్లు అందరు బాగానే సహకరించారని అన్నారు. వృద్ధులకు వికలాంగులకు ఓటు హక్కును వినియోగించుకొనుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. మండలంలో ప్రతి ఒక్కరు సహకరించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉప్పునుంతల :. రూ.లక్షల్లో ఖర్చయినా తాము ఓటు వేయాల్సిందే.. ప్రజాస్వామ్య బద్ధంగా పాలకులను ఎన్నుకోవడంలో తాము భాగస్వాములై తాము పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలనే ఉన్నతమైన ఆలోచనతో ఉప్పునుంతల మండలం ఉప్పరిపల్లి గ్రామానికి చెందిన బొజ్జ అమరేందర్‌రెడ్డి విదేశాల(అమెరికా) నుంచి తరలి వచ్చారు. లక్షలు ఖర్చు చేసి, రోజుల తరబడి ఉద్యోగాలకు సెలవు పెట్టి ఒక్క ఓటు కోసం వేల కిలోమీటర్లు విమాన ప్రయాణం చేసి వచ్చిన ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు అంటున్నారు.

వెల్దండ : వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని 32 గ్రామపంచాయతీలలో సోమవారం పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల అధికారులు మండల వ్యాప్తంగా 35 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా మహిళల కోసం మోడల్ పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేసి మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. వెల్దండ మండలం రాఘయి పల్లి పోలింగ్ బూత్ లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి , వెల్దండ పోలింగ్ బూత్ లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ ,చౌదర్పల్లి పోలింగ్ బూత్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుంకి రెడ్డి వరప్రసాద్ రెడ్డి లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వెల్దండలో జరుగుతున్న పోలింగ్ సరళిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి , బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వేరువేరుగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. అలాగే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వెల్దండలో పోలింగ్ సరళని పరిశీలించారు. వెల్దండ మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోనియా గ్రామాలలో ప్రజాప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



పెంట్లవెల్లిలో..





వంగూరులో..

తిమ్మాజిపేట : పార్లమెంట్ జరిగిన ఎన్నికలలో 74.14 పోలింగ్ నమోదు అయింది. 103 ఏళ్ల మల్లయ్య అనే శతాధిక వృద్ధుడు మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు తిమ్మాజిపేట మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉండగా 38 పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించగా మండలంలోని పలు గ్రామాలలో ఓట్లు వేసేందుకు బారులు తీరారు. తిమ్మాజిపేట మండలంలో 32వేల 421 ఓటర్లు ఉండగా పోలింగ్ సందర్భంగా సోమవారం 24038 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా గ్రామాలకు నూతనంగా ఓటు హక్కు వచ్చిన యువతీ యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి ఓటు వేశారు. బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి నేరేళ్లపల్లి గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా డిసిసిబి డైరెక్టర్ యొక్క రఘునందన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో మండలంలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య 103 ఏళ్ల వయోవృద్ధుడు వీల్ చైర్ లో వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నాడు వ్యవసాయ పొలాలకు వెళ్లాలనే ఉదేశంతో ఓటు వేసేందుకు ఉదయమే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు.




కల్వకుర్తిలో..



ఉప్పునుంతలలో..













ఉర్కొండలో..

పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించిన కలెక్టర్, ఎస్పీ



నారాయణపటటౌన్ : నారాయణపేటజిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో సోమవారం నిర్ణీత సమయానికి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియను కలెక్టరేట్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎస్పీ.యోగేష్ గౌతమ్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గరిమా నరులలు పర్యవేక్షించారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన.. ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా



మరికల్ : మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న మహబూబ్ నగర్ పార్ల మెంటు ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీల కులు షెవాంగ్ గ్యాచో భూటియా పరిశీ లించారు. సోమ వారం నారాయణపేట, జిల్లాలోని మరికల్, ధన్వాడ మండలాల్లోని వివిధ గ్రామాలలో కొనసా గుతున్న పార్లమెంట్ ఎన్నికలను ఆయన పరిశీ లించారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని అధికా రులను ఆదేశించారు. సమస్యలు ఏమైనా ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను కోరారు. ప్రశాంతంగా జరుగుతున్న ఎన్నికలను చూసి ఆయన పోలింగ్ అధికారులను ప్రశంసించారు.

ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్, ఎస్పీ దంపతులు





నారాయణపేటటౌన్ : లోక్ సభ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 130వ పోలింగ్ కేంద్రం గ్రౌండ్ స్కూల్లో కలెక్టర్ కోయ శ్రీహర్ష తమ ఓటు హక్కును వినియోగి ంచుకున్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 129వ పోలింగ్ కేంద్రంలో ఎస్పీ యోగేష్ గౌతం, శశికిరణ్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైందని, ప్రతి ఓటర్ విధిగా నియోగించుకోవాలని కోరారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సాయంత్రం 6 గంటల వరకు ఓటు వేసే అవకాశం ఉందని తెలిపారు.

ఓటుహక్కును .. వినియోగించుకున్న ఎమ్మెల్యేలు



నారాయణపేటటౌన్ / మక్తల్ : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి ధన్వాడ మండల కేంద్రంలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మక్తల్ నియోజకవర్గ కేంద్రం స్థానిక బాలికల ఉన్నత పాఠశాల బూత్ నెం.161 లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వా



మ్యంలో ఓటు చాలా విలువైందని 18 సంవత్సరంలో పైబడి ఓటు హక్కు గలవారు తమ ఓటును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం అన్నారు. ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎట్టి పరిస్థితుల్లో ఓటు వేయడం మర్చిపొవద్దని అన్నారు.

పోలింగ్ సరళి పరిశీలన



ఊట్కూర్ : పార్లమెంటు ఎన్నికల్లో సందర్భంగా ఉట్కూర్ మండలంలోని నిల్ గుర్తి, పులమామిడి , బిజ్వర్ పోలింగ్ కేంద్రాలల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని మక్తల్ నియోజవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి పరిశీ లించారు. అలాగే ఊట్కూర్ లో పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సర ళిని మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్ల వంశీధర్‌రెడ్డి పరిశీలించారు.

అమెరికా నుంచి వచ్చి.. ఓటును వినియోగించుకున్న దంపతులు



మరికల్ : సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికలు మరికల్ మండలంలో ప్రశాం తంగా జరిగాయి. మరికల్ మండలం అప్పంపల్లి గ్రామా నికి చెందిన ఎల్లన్నగారి అర్చన, హర్షవర్ధన్ రెడ్డి దంపతులు వృత్తి రీత్యా అమెరికాలో ఉం టారు. పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల కోసం అమెరికా నుంచి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందు బాటులో ఉండి కూడా కొందరూ తమ ఓటు హక్కును వినియో గించుకోకపోవడం కొసమెరుపు. తమ అమూల్యమైన ఓటుహక్కును వినియోగించుకున్న వారికి కొందరు కృతజ్ఞతలు తెలిపారు.

ఏర్పాట్లపై హర్షం ..

ఊట్కూర్ : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మండలంలోని చిన్న పొర్ల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో వచ్చిన అధికారులకు పోలింగ్ ఏజెంట్లకు స్థానిక పంచాయతీ కార్యదర్శి టిఫిన్ భోజనం మజ్జిగ నిమ్మకాయ రసం స్నాక్స్ సౌకర్యాలు ఏర్పాటు చేయడం పట్ల అధికారులు పోలింగ్ ఏజెంట్లు హర్షం వ్యక్తం చేశారు.



పోలింగ్ ప్రశాంతం

- మరికల్ మండలంలో 66.67 శాతం
- కృష్ణా మండలంలో 69.05శాతం

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ సాయంకాలం ఐదు గంటల వరకు 66.67శాతం జరిగాయి. ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీసులుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వృద్ధుల కోసం ట్రయాంగిల్ సైకిళ్లను ఏర్పాటు చేశారు. పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎస్పీ యోగేష్ గౌతమ్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షించారు.

మరికల్ : మరికల్ మండలంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మహబూబ్‌నగర్ పార్లమెంటు ఎన్నికల్లో నారాయణపేట నియోజకవర్గంలో ఉదయం 7 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహించిన ఎన్నికల్లో 66.67 శాతం పోలింగ్ ఓట్లు నమోదైనట్లు మండల అధికారులు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో ఓటు హక్కును డాక్టర్ చల్లా వంశీ చందర్ రెడ్డి కుటుంబ సభ్యులు వినియోగించుకోవడం జరిగిందని కార్యకర్తలు వివరించారు.తీలేరు గ్రామంలో నారాయణపేట జిల్లా డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మరికల్ మండలంలోని పెద్ద చింతకుంట గ్రామంలో టీపీసీసీ సభ్యులు, అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ,కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి మన్యం శ్రీనివాస్ రెడ్డి తన ఓటు హక్కును మరికల్ మండలంలోని కనుమనూరు, గ్రామంలో వినియోగించుకున్నట్లు కార్యకర్తలు వివరించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో, యువకులు, మహిళలు, వ్యాపారస్తులు, వృద్ధులు, వికలాంగులు, తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

క్రిష్ణా : కృష్ణా మండలంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలోని 13 గ్రామపంచాయతీలో సార్వత్రిక ఎన్నికలలో 69.05శాతం పోలింగ్ జరిగినట్లు తహసీల్దార్ దయాకర్ రెడ్డి తెలిపారు. మండలంలో 29 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 21 వేల 748 ఓటర్లకు గాను 15 వేల 18 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో పురు షుల ఓట్లు అత్యధికంగా పోలయ్యాయి, మురార్ దొడ్డి గ్రామ పోలింగ్ స్టేషన్‌లో అత్యధికంగా 90.17 శాతం ఓటింగ్ జరగగా, కృష్ణ గ్రామంలోని పోలింగ్ స్టేషన్ 86 లో అత్యల్పంగా 54.76 పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. మండలంలోఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు తంగడిగి బూత్‌లోకి నీరు చేరింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరిగింది.

ఓటింగ్ సరళిని పరిశీలించిన .. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా

మరికల్ : మరికల్ మండల కేంద్రంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి మరికల్ పట్టణంలో సాయంత్రం 4:45 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల బూత్‌లను పరిశీలించారు. అనంతరం ఎన్నికల అధికారులను ఈవీఎం లు సరిగ్గా పని చేస్తున్నాయా లేదా ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. చల్లా వంశీ చందర్ రెడ్డి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరీష్, మండల అధ్యక్షులు బి.వీరన్న, కేడిఆర్, జి రాఘవేందర్,టి నారాయణ రెడ్డి, కాటేకొండ అంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, ఎల్ రాములు, రామకృష్ణ, బైసన్ రఘు, రామకృష్ణారెడ్డి, సీమ గోపాల్, కేడిఆర్ రాము, గొల్ల రాజు, బొంత మొగలి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊట్కూర్ : పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మండలంలో ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ప్రజలు తమ ఓటుహక్కును వినిగించుకున్నారు. మండలంలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. మండలంలో 71.1 పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. పోలింగ్ బూత్ ల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



ఊట్కూర్‌లో..



మరికల్‌లో..



క్రిష్ణాలో..



నారాయణపేటటౌన్‌లో..



నారాయణపేటటౌన్‌లో..



ఊట్కూర్‌లో..



మరికల్‌లో,,



క్రిష్ణాలో..



ఊట్కూర్‌లో..

నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 69.01శాతం పోలింగ్









కందనూలు : నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అల్లంపూర్, గద్వాల, వనపర్తి, కొల్లాపూర్, నాగర్ కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 2057 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ముగిసే సరికి 69.01 శాతం పోలింగ్ నమోదైంది.గత 2019 మేలో జరిగిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో 62.33శాతం పోలింగ్ శాతం నమోదు కాగా ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో 69.01 శాతం పోలింగ్ నమోదైంది.ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పూర్తిస్థాయి ఓటర్ టర్న్ అవుట్ ను రేపటి ఉదయంలోగా వెల్లడి కానున్నాయి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
మంగళవారం | మే 14, 2024 | www.navatelangana.com

ఓటు హక్కు వినించుకున్న మాజీ ఎంపీ డాక్టర్ మంద జగన్నాథం



ఇటిక్యాల : పార్లమెంటు ఎన్నికల పోలింగ్ లో భాగంగా సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలంలోని కొండేరు గ్రామంలో బూత్ నంబర్ 9లో మాజీ ఎంపీ డాక్టర్ మంద జగన్నాథం ఓటు హక్కు వినియోగించుకున్నారు. తన యుడు మంద శ్రీనాథ్, వారితో పాటు మందా యెహెూన్‌లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. షేక్ పల్లి గ్రామంలో ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి లు, మునగాల జెడ్పీటీసీ హనుమంత్ రెడ్డి, ధర్మవరం గ్రామంలో సింగల్ విండో అధ్యక్షులు రంగారెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే



తిమ్మాజిపేట : తిమ్మాజిపేట మండలంలో ఓటింగ్ సరళని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచుకుల్ల రాజేష్ రెడ్డి పరిశీలించారు. గోరిట, గుమ్మకొండ , మరికల్ , తిమ్మాజీపేట గ్రామా లలో ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఆయా గ్రామాలలో ఈవీఎంలు మొరాం ఖంచాయా అని ఎన్నికల అధికారులను అడి గారు. అనంతరం మండల కేంద్రంలో నాయకులతో కలిసి ఓటింగ్ ఎలా జరుగుతుందని ఆరా తీశారు. ఆయన వెంబడి మండల నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, బాలరాజు , ఉస్మాన్ , ముబారక్, దేవస్వామి , రావుఫ్ , మేడవులు, బెన్నీ , ఆనందచారి తదితరులు వున్నారు.

పోలింగ్ సరళిని.. పరిశీలించిన నాయకులు









ధరూర్ : లోక్ సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం ధరూర్ మండల ర్యాలంపాడు గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు మన బాధ్యత అని భావించి ఓటు వేయాలని ఆకాంక్షించారు. అలాగే మండలంలోని మార్లబీడులో ఓటింగ్ సరళని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటుహక్కును ఓటర్లు విధిగా వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా మండలంలోని పెద్దపాడు , చిన్నపాడు, పార్చర్ల, మన్నాపురం, గుడ్డెందొడ్డి, మల్ దొడ్డి, ద్యాగదొడ్డి, నెట్టెంపాడు గ్రామాల పంచాయతీలోని బూత్ బూత్ తిరుగుతూ పోలింగ్ సరళి పరిశీలిస్తూ స్థానిక పోలింగ్ ఏర్పాట్లను బూత్ లెవెల్ ఆఫీసర్స్ , బీ ఎల్ వో , ఆశా వర్కర్స్, స్థానిక పోలీస్ సిబ్బందిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని కోరారు. దేశం, మీ ప్రాంత అభివృద్ధి, మీ పిల్లల భవిష్యత్ అలోచించి ఓటు వేయాలి అని కోరారు. ధరూర్ , గట్టు, కేటీ దొడ్డి మండలంలోని,మర్లబీడు , ర్యాలంపాడు, తుమ్మల చెరువు , బస పురం , అల్లూరు, మల్లపురం , తారపురం గ్రామాల పంచాయతీలలో గద్వాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండ్ల రాజశేఖర్ రెడ్డి బూత్ బూత్ తిరుగుతూ పోలింగ్ సరళిని పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ర్యాలంపాడు, నరేందర్ రెడ్డి , ర్యాలంపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు, డీ.ఆర్.శ్రీధర్, చిన్నపాడు ఆంజనేయులు, తోట రాములు, ఆంజనేయులు, రాములు, సవారన్న కిష్టప్ప, సురేష్ , కాంగ్రెస్ నాయకులు ర్యాలంపాడు ఎస్.నరేందర్ రెడ్డి , మర్లబీడు గాళ్ల సురేష్ , తిమప్ప ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సీబీఎస్ఈ ఫలితాలలో .. మాంటిస్సోరీ పాఠశాల ఆధిక్యత



అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరీ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు 2023- 24 విద్యా సంవత్సరానికి సీబీఎస్ఈ పరీక్ష ఫలితాల్లో విజయ దుందుబీ మోగించారు. 376 మంది విద్యార్థులు పరీ క్షలు రాయగా 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ రవిప్రకాష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీనిధి అనే విద్యార్థిని 490 మార్కులు సాధించి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మొదటి స్థానం సాధించినట్లు, జె.లితీష అనే విద్యార్థిని 486 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. 54 మంది విద్యార్థులు 90 శాతం కంటే అధికంగా మార్కులు సాధించారని, సబ్జెక్టుల వారీగా అత్యుత్తమ ఫలితాలను సాధించి పాఠశాల కీర్తిని పెంచారని పాఠశాల డైరెక్టర్ కె యస్ వి. రవి ప్రకాశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని, భవిష్యత్తులో కూడా ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు పీ. నాగలక్ష్మి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యా ర్థులు, ఉపాధ్యాయులను అభినందించారు.



ప్రశాంతంగా.. పోలింగ్

- గద్వాల జిల్లాలో 74.02శాతం
- అలంపూర్ నియోజకవర్గంలో 73.11శాతం
- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి బీ.ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ సోమవారం సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి జోగులాంబ గద్వాల జిల్లాలో 74.02 శాతం పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బీ.ఎం. సంతోష్ తెలిపారు. గద్వాల్ అసె ంబ్లీ నియోజకవర్గ పరిధిలో 74.93శాతం అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 73.11శాతం పోలింగ్ జిల్లా మొత్తం 74. 02 శాతం పోలింగ్ జరిగినట్లు చెప్పారు. సాయంత్రం 6:00 గంటలలోపు పోలింగ్ కేంద్రం క్యూ లైన్ లో ఉన్నవారందరు ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశం కల్పించినట్టు తెలిపారు. పోలింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల అధికారులు, సిబ్బంది ఉదయం నుంచి తమ విధులను పకడ్బందీగా నిర్వహి స్తున్నట్లు చెప్పారు.

అలంపూర్ : నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికలు ఎన్నికలు అలంపూర్ నియోజకవర్గ కేంద్రంలో సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. సాయంత్రం 6గంటలకు వరకు 71 శాతం పోలింగ్ నమోదైంది. అలంపూర్ మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో అధికారులు అవసరమయ్యే తాగునీరు వైద్య సదుపాయాలను కల్పించారు. అయిజ మండల పరిధిలోని చిన్న తాండ్రపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అలంపూర్ మండల కేంద్రంలో తమ ఓటు హక్కు వినియోగించుకోగా, ఉండవల్లి మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు లు తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఉండవల్లి మండలంలో 78 శాతం..

ఉండవల్లి : ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. ఈవీఎంల ద్వారా ఓటింగ్ నమోదును సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ నమోదు కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. మండలంలోని 16 గ్రామపంచాయతీలో 78 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల్లోనూ 144 సెక్షన్ విధించి శాంతిని భద్రతల పర్యవేక్షణ నిర్వహించారు. ఎలాంటి సమస్యలు లేకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా వ్యవహరించింది. అలాగే మానవపాడు మండలంలో 76శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెంబడించారు.

ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ సర్పంచ్ కుటుంబసభ్యులు

గట్టు : సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలంలోని మల్లంపల్లి గ్రామంలో తాజామాజీ సర్పంచ్ మాణిక్యమ్మ కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగి ంచుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న.. శాట్స్ మాజీ చైర్మన్ డాక్టర్ అంజనేయ గౌడ్

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ మాజీ చైర్మన్ డాక్టర్ అంజనేయ గౌడ్ తన స్వగ్రామమైన ఆలూరులో తన ఓటు హక్కును వినియోగిం చుకన్నారు. అనంతరం గ్రామస్తులతో ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.



అలంపూర్‌లో..



జోగులాంబ గద్వాలలో



జోగులాంబ గద్వాలలో..



జోగులాంబ గద్వాలలో..



జోగులాంబ గద్వాలలో..



జోగులాంబ గద్వాలలో..



అలంపూర్‌లో..



అలంపూర్‌లో..



ఉండవల్లిలో..



అలంపూర్‌లో..



గట్టులో..



గట్టులో..